# తూర్పు నియోజకవర్గ పరిధిలో దేవినేని ప్రచారం

విజయవాడ తూర్పు, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్,ధనేకుల వారి వీధి, కాకతీయ బజార్ పరిసరాల ప్రాంతాలలో దేవినేని సుధీర ,13వ డివిజన్,లక్ష్మీపతి నగర్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి ,కేశినేని హైమ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ ఇంచార్జ్ మాగంటి నవీన్,13వ డివిజన్ ఇంచార్జ్ రామాయణపు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు,వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక

సూర్య

17వ వసంతంలోకి..

ఎన్టీఆర్ - కృష్ణా

మంగళవారం 16 ఏప్రిల్ 2024 పేజీలు 8


## ఇలాంటి దాడులతో

# తన సంకల్పం చెక్కు చెదరదు..

**పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరు: సీఎం జగన్**

**- గుడివాడలో సీఎం జగన్ 'మేమంతా సిద్ధం సభ' సూపర్ హిట్.**

**- జన సముద్రమైన నాగవరప్పాడు రోడ్లు**

**- అరిపిరాల నుండి గుడివాడ వరకు దారి పొడవున వెల్లువలా ప్రజలు.**

**- అడుగడుగున సీఎం జగన్ కు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం**

**- కిక్కిరిసిన జనంతో నిండిన సభా ప్రాంగణం.**

**- సభికులనుద్దేశించి ప్రసంగించిన సీఎం జగన్, ఎమ్మెల్యే కొడాలి నాని**

**- జరగబోయే ఎన్నికల్లో పెత్తందారుల ఓటమి తప్పదు: జగన్**

**- మరో 50 రోజుల్లో జగన్ సీఎం అవుతారు.**

**- చంద్రబాబును ప్రజలు పాతాళానికి తొక్కుతారు: నాని**

గుడివాడ, మేజర్ న్యూస్:తనపై ఒక రాయి వేసినంత మాత్రాన పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరని ఇలాంటి దాడులతో తన సంకల్పం చెక్కు చెదరదని ముఖ్యమంత్రి జగ్మోహనరెడ్డి పేర్కొన్నారు. గుడివాడలో సీఎం జగన్ మేమంతా సిద్ధం సభను సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో పెత్తందారుల ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఇలాంటి దాడుల వల్ల నా సంకల్పం చెక్కు చెదరదన్న ఆయన.. ఈ స్థాయికి వాళ్లు దిగజారారు అంటే మనం విజయానికి దగ్గరగా, వాళ్లు విజయానికి దూరంగా ఉన్నారని అర్థం చేసుకోవాలన్నారు. ఈ తాటాకు చప్పుళ్లకు జగన్ అదరడు బెదరడు అని స్పష్టం చేశారు. సీఎం జగన్ నా నుదిటి మీద వారు చేసిన గాయం.. కంట్లో తగల్లేదు అంటే.. దేవుడు ఇంకా పెద్ద స్క్రిప్ట్ రాశాడని పేర్కొన్నారు.. నా నుదిటి పై గాయం 10 రోజుల్లో మానుతుంది.. కానీ, చంద్రబాబు పాలనలో చేసిన గాయాలు, మోసాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరన్నారు. గాయపరచటం, కుట్రలు చేయటం చంద్రబాబు నైజంగా చెప్పుకొచ్చిన ఆయన.. ప్రజలకు మంచి చేయటం నా నైజం అని స్పష్టం చేశారు. ఇక, కృష్ణాజిల్లాలో ప్రజల సముద్రం.. మే 13న జరగనున్న మహా సంగ్రామంలో మంచి వైపు నిలబడిన సముద్రమిది అని అభివర్ణించారు. పెత్తందారులతో యుద్ధానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక, ప్రజలే నా స్టార్ క్యాంపెయినర్లు.. ప్రజలకు మంచి చేసిన ధైర్యంతో మీ ముందు ఉన్నాను అన్నారు సీఎం జగన్.. అబద్ధాలతో కోటలు కట్టిన వారంతా నాపై యుద్ధానికి దిగారు.. కుట్రలు, అబద్ధాలు, మోసాలతో నాపై దాడికి దిగుతున్నారని ఫైర్ అయ్యారు. ఎవరు ఎన్ని చేసినా జగన్ అదరడు, బెదరడు.. ప్రజలు అనే శ్రీకృష్ణుడు అండగా ఉన్న అర్జునుడు నేను అన్నారు. ఇక, అర్జునుడిపై ఒక బాణం వేసినంతమాత్రాన కురుక్షేత్రంలో కౌరవులు నెగ్గినట్టు కాదు జగన్‌పై ఒక రాయి వేసినంత మాత్రాన మన పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరు. ఇలాంటి దాడులతో నా సంకల్పం చెక్కు చెదరదు అని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు, సీఎం జగన్ అభిమానులు, వేలాదిగా ప్రజానీకం పాల్గొన్నారు.

గుడివాడ నాగవరప్పాడులో మేమంతా సిద్ధం బస్సు యాత్ర సోమవారం దిగ్విజయంగా జరిగింది. వేలాదిమంది ప్రజానీకంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సభా వేదిక నిండిపోవడంతో నాగవరప్పాడు రోడ్లన్నీ సభకు వచ్చిన జనంతో కిటకిటలాడాయి. తొలుత గన్నవరం నుండి గుడివాడ సరిహద్దు అరిపిరాల మీదుగా గుడివాడ నియోజకవర్గంలోకి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రవేశించింది. పుట్టగుంట మీదుగా సాగిన బస్సు యాత్ర






ప్రసంగంలో భాగంగా ఎమ్మెల్యే కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ తో పాటుగా జిల్లాలోని ఒక్కొక్క అభ్యర్థిని సబికులకు చూపిస్తూ వారందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజానీకానికి సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సీఎం జగన్ కొద్దిసేపు మాట్లాడారు. మేమంతా సిద్ధం సభలో మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి పేర్ని నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, మచిలీపట్నం అభ్యర్థి పేర్ని కిట్టు, పెడన అభ్యర్థి ఉప్పాల రాంప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, గుడివాడ నియోజకవర్గంలోని వైయస్సార్ జొన్నపాడులో సీఎం జగన్ బ్రేక్ తీసుకున్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు సభా వేదిక వద్దకు సీఎం జగన్ బస్సు యాత్ర చేరుకుంది. అరిపిరాల నుండి గుడివాడ సభా ప్రాంగణం వరకు దారి పొడవున వెల్లువలా వచ్చిన ప్రజానీకం సీఎం జగన్ కు అపూర్వ స్వాగతం పలికారు. సభా వేదిక వచ్చిన తర్వాత సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేశారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నాని ప్రసంగించారు.

**మనందరి నమ్మకం సీఎం జగన్: కొడాలి నాని**

నిన్న జరగాల్సిన సభ వాయిదా పడిన ఇంత ఘనంగా సభ జరగడం, సీఎంను ఆశీర్వదించడానికి వేలాది మంది రావడం రావడం ఎంతో సంతోషంగా ఉందని కొడాలి నాని అన్నారు. స్కూలుకి వెళ్లే పిల్లల తరువాయి 5 లో..






# కంచికచర్లలో భారీ నగల చోరీ

5లో..

## సీఎం పై దాడి కుట్రలో

# కేశినేని నాని, వెల్లంపల్లి సూత్రధారులు

**మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా**

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :సీఎం జగన్ మోహన్ రెడ్డి పై దాడి కుట్ర లో ఎం పి కేశినేని నాని, ఎమ్మెల్యే వెల్లంపల్లి సూత్రధారులని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు అన్నారు.సోమవారం మొగల్రాజపురం లోని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూబీ-సీఎం పై దాడి కుట్ర లో కేశినేని నాని, వెల్లంపల్లిసూత్రధారులు ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన రౌడీ షీటర్ వంకా శ్రీను అనే రౌడీ షీటర్ తో ఈ పని చేయించినట్లు మాకు సమాచారం వచ్చిందని, తరువాయి 3 లో..



## కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా భాస్కర రావు

నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జాతీయ కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా ఐలపోగు. భాస్కరరావు నియమించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు . బొర్రా. కిరణ్ సూచన మేరకు ఏపీ కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ డా. ఎన్. తులసీ రెడ్డి సిఫార్స్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డీ ఆశీస్సులతో ఐలపోగు. భాస్కరరావు ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ గా నియమించారు. కాంగ్రెస్ పార్టీ తోలుర్ నాయకులకు భాస్కరరావు ధన్యవాదాలు తెలియజేశారు.



## మీడియా ఆత్మీయ సమావేశంలో వసంత కృష్ణప్రసాద్

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియా సోదరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



పలు విషయాలపై మీడియా సోదరులతో చర్చించారు. ఆయన మీడియా సోదరులకు తను ఎప్పుడు అండగా ఉంటానని, సమాజంలో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు వారి అభిప్రాయాలను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్, కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఆత్కూరు వైసీపీ నాయకులు

గన్నవరం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ :కృష్ణాజిల్లాలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటిస్తున్న సమయంలోనే వైసీపీ కి పలువురు నాయకులు, కార్యకర్తలు ఝలక్ ఇచ్చారు. పలువురు వైసీపీ నాయకులు సోమవారం యార్లగడ్డ సమక్షంలో టీడీపీ గూటికి చేరారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామ



టీడీపీ అధ్యక్షులు అట్లూరి రామకిరణ్ ఆధ్వర్యంలో ఆత్కూరుకు చెందిన వైసీపీ నాయకులు సోమవారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన ఆర్. తిరుపతి, హెచ్ వాసు, పి. గడ్డియ్యా, పి. యశ్వంత్, జి. దుర్గాప్రసాద్, బి. తేజ, షేక్ పతీష్, ఎం. నాగసాయి, జె. జీవన్ బాబు, ఎస్కే రంగ, జి. వినయ్ కుమార్, డి. గౌరినాయుడు, మూలుపూరి నాని, మలాది సుధీర్లకు గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దారం విజయ్, తమ్మిరెడ్డి సాంబాశివరావు, కలపాల ఆశీర్వాదం, లంక వీరభద్రరావు, అట్లూరి మోహన్ బాబు, షేక్ బాజీ, భూషణం పాల్గొన్నారు. చేరికలు కొనసాగుతుండటంతో టీడీపీలో జోష్ నింపుతుంది.

### ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో

## సీపీఎం నాయకుల గృహ నిర్బంధం

గుడివాడ, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి జగన్ గుడివాడ పర్యటన సందర్భంగా సీపీఎం నాయకులు బి. వి.శ్రీనివాసరావు, టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బసవ అరుణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్సీపీ రెడ్డి మరికొందరు వామపక్ష నాయకులు, కార్యకర్తలను ఉదయం 6.00 గంటలకు హౌస్ అరెస్ట్ చేశారు. టిడ్కో ఇళ్ల రుణమాఫీ హామీ, కాలనీలో వసతులపై సీఎం హామీ ఇవ్వాలని గత కొన్ని రోజులుగా కాలనీలో ఆందోళన నిర్వహిస్తున్నారు. సీఎం సిద్ధం సభ వద్ద కూడా ఆందోళన చేస్తారని ముందస్తుగా గృహ నిర్బంధం చేసినట్టు పోలీసులు చెబుతున్నారు.





## జనసమూహంతో పోటెత్తిన గన్నవరం

గన్నవరం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: గన్నవరంలో మేమంతా సిద్ధం 15వ రోజు సీఎం జగన్ బస్సు యాత్రలో జనసంద్రం తరలివచ్చింది. ఏప్రిల్ 13న తనపై జరిగిన దాడి తర్వాత సీఎం జగన్ తన యాత్రను ప్రారంభించారు. గన్నవరంలో ఆయనకు మద్దతుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మెహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసమీకరణ కార్యక్రమం నిర్వహించారు.



సోమవారం ఉదయం 11 గంటలకు బస్సు యాత్రలో భాగంగా గన్నవరంలో ఎమ్మెల్యే వంశీ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన బస్సు యాత్ర. ఈ కార్ర్యమంలో భాగంగా లక్షలాదిమంది జన సమూహం తమ నాయకుడు వల్లభనేని వంశీ మోహన్ వెంటే మేము అంటూ వివిధ గ్రామాల నుండి గన్నవరం చేరుకున్నారు. బస్సు యాత్రలో తమ నాయకులను చూడాలి అని వేలాదిగా ..లక్షలాదిగా వచ్చిన జనానికి వంశీ మోహన్ అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతులు జోడించి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి రానున్న మన ప్రభుత్వంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలి అని జగన్మోహన్ రెడ్డి కోరారు. వేలాదిగా వచ్చిన ప్రజానీకానికి ఎమ్మెల్యే వంశీ అభివాదం తెలుపుతూ బస్సు యాత్ర ముందుకు నడవడం జరిగినది. అటు రాజమండ్రి నుంచి విజయవాడ వైపు వెళ్లే బస్సులకు వాహనాలకు ఇబ్బంది లేకుండా పోలీస్ సిబ్బంది చాలా



కష్టపడ్డారు అని వల్లభనేని వంశీ మోహన్ కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, మార్కెట్ చైర్మన్ తోట కరుణ వెంకయ్య, సురేష్ పడమట ఆధ్వర్యంలో లక్షలాదిమందికి ఇబ్బందీ లేకుండా సురక్షితం గా ఇంటికి పంపేవరకు దగ్గర ఉండి చూసుకున్నారు.

# టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా బొమ్మసాని

### బొమ్మసానిని సత్కరించిన ఎమ్మెల్యే వసంత

విజయవాడ రూరల్,మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా గొల్లపూడికి చెందిన సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు నియమితుల య్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసిన్నట్లు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఆయన్ని, ఈ పదవిలో నియమించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.దీన్ని పురస్కరించుకొని బొమ్మసాని సుబ్బారావు ని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు. ఆయనకు శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్ సమక్షంలో

# వైసీపీలో చేరిన పలువురు నందిగామ నాయకులు

నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం నందిగామ నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుచ్చుకున్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , ఎంపీ కేశినేని నాని ,



ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వెంట బయలుదేరి కేసరపల్లి లోని... సీఎం జగన్ బస్సు యాత్ర క్యాంపులో పార్టీలో నందిగామ నియోజకవర్గ నేతలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ మరి కొంతమంది టిడిపి నాయకులు త్వరలో వైసీపీలో జాయిన్ అవుతారని, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే ,ఎంపీ సీట్లు వైసీపీ కైవసం చేసుకుంటుందని



అన్నారు. నందిగావా నియోజకవర్గానికి చెందిన చిరుమామిళ్ల శ్రీనివాసరావు (బుజ్జి) మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్) వడ్డెల్లి శ్రీనివాసరావు (టిడిపి సీనియర్ నాయకులు,నందిగామ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త )బోడపాటి బాబురావు (గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి),సీనియర్ నేత కన్నెగంటి



జీవరత్నం,తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మావతి సోదరుడు యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత మాజీ పోలీసు అధికారి యర్రగొర్ల రామారావు,నందిగామ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక



వర్గానికి చెందిన ప్రముఖ లాయర్ గోపు శ్రవణ్ ,ముస్లిం మైనార్టీ టిడిపి పార్లమెంట్ మాజీ అధ్యక్షులు షేక్ కరీముల్లా ఆయన సతీమణి కేకే వృద్ధాశ్రమ నిర్వాహకులు ,మాజీ ఉమ్మడి ఏపీ సెన్సార్ బోర్డు నెంబర్, జువైనల్ జస్టిస్ బోర్డ్ నెంబర్ డాక్టర్ హసీనా బేగం, ప్రముఖ వ్యాపారవేత్త, టిడిపి నాయకులు కొమ్ము విజయరాజు తదితరులు సీఎం జగన్ చేతుల మీదుగా కండువా కప్పుకొని జాయిన్ అయ్యారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# దళితులను మోసం చేసింది వైసీపీ

కృత్తివెన్ను ఏప్రిల్ 15 మేజర్ న్యూస్. దళితులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని దళిత నాయకులు ఆరోపించారు. సోమవారం పడతడిక గ్రామంలో దళిత తేజం తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. దళితులకు సంబంధించిన 26 పథకాలను జగన్మోహన్ రెడ్డి ఇవ్వకుండా దళితులను మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులందరూ ఎన్డీయే కూటమిని బలపరిచి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి స్థానంలో ఉంచేందుకు అందరూ అహర్నిశలు కష్టపడాలని విజ్ఞప్తి చేశారు. పెడన నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీకి చెందిన కాగిత కృష్ణ ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ గోపు నాగబాబు, పార్లమెంట్ ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి బాలజేసు,మండల ఎస్సీ సెల్ కన్వీనర్ అమృతాల రాజు,గ్రామ కన్వీనర్ పాలపర్తి ప్రకాష్, నందిగాం సర్పంచ్ బోడ్డు చినబాబు, అర్తమూరు మాజీ సర్పంచ్ భూపతి రమేష్, తెనాలి సుధాకర్, ప్రసాద్, చెన్నకేశవరావు, తాతాజీ మండల ఎస్సీ సెల్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ కి మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

గన్నవరం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్. ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సూచన మేరకు గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి



ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ను సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. మందకృష్ణ మాదిగ సూచన మేరకు యార్లగడ్డ కి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో యార్లగడ్డ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మద్దతు తెలపటం సంతోషంగా ఉందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో చేపట్టే అన్ని కార్యక్రమాల్లో మాదిగలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మాదిగ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డప్పు కళాకారులకు, ఇతర వృత్తుల వారికి పింఛన్లు అందజేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కుటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. యార్లగడ్డ ను కలిసిన వారిలో నిడమర్తి బుజ్జరావు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకులు మంద వేణుబాబు మాదిగ, చోడవరపు వెంకటేశ్వరరావు మాదిగ, సిర్ర అశోక్ కుమార్ మాదిగ, చేదుర్తిపాటి రమేష్ బాబు, పులపాక కుమార్, వంగూరి మరియదాసు, నందేటి తిరుపతిరావు, కోట బాబురావు, రెడ్డి గోపాల్ రావు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి కావాలంటే సౌమ్య ను గెలిపించాలి

నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: నియోజకవర్గం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత




అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సోమవారం నాడు నందిగామలో తంగిరాల సౌమ్యను రాష్ట్ర టిడిపి నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు జంగా చెంచురెడ్డి (విస్సన్నపేట), నెలకుదిటి నాగేశ్వరరావు (నందిగామ),దొండపాటి భాస్కరరావు (కంచికచర్ల) తదితరులు కలిసి స్వామివారి చిత్రపటాన్ని,శేష వస్త్రాన్ని అందజేసి దృశ్యాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ రావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గానికి చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నదీ జనాలను తీసుకురావాలన్న,గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి కృష్ణానది పై ఆగిపోయిన ఎత్తిపోతల పథకాలు అన్ని పూర్తి కావాలన్నా,2019 నుంచి 2024 వరకు ఆగిపోయిన నందిగామ నియోజకవర్గ అభివృద్ధి తిరిగి కొనసాగాలి అన్న,రాబోయే శాసనసభ ఎన్నికలలో నందిగామ నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్యను తిరిగి గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం నందిగామ నియోజకవర్గ ప్రజలపై ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో నందిగామ తెలుగుదేశం పార్టీ నాయకులు కే.వెంకట్రావు,గుత్తికొండ రాంబాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమ్మినేని జ్వాలా ప్రసాద్,తెలుగు యువత నాయకులు ఆలపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గౌడలకు అండ తెలుగుదేశం జెండా

**కరపత్రం విడుదల చేసిన టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

విజయవాడ, మేజర్ న్యూస్ : సింగ్ నగర్ లోని షాదీఖానా నందు నేడు జరిగే గౌడ, ఈడిగ, శ్రీ శయన, శెట్టి బలిజ, యాత సంఘీల ఆత్మీయ సమావేశానికి టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ని ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిందిగా గౌడ సంఘ నాయకులు ఆహ్వానించారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సోమవారం కేశినేని శివనాథ్ గౌడలకు అండ తెలుగుదేశం జెండా కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్, సెంట్రల్ నియోజకవర్గ గౌడ సెక్రటరీ బి.తిరుపతి గౌడ్, సెంట్రల నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు పలగాని శివ,, మాజీ కార్పొరేటర్ పిరియ సోమేశ్వరరావు, జిల్లా బిసి సెల్ సెక్రటరీ అమర్నాథ్ గౌడ్, 63వ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పుప్పా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.




(మొదటిపేజీ తరువాయి)

## కేశినేని నాని, వెల్లంపల్లి సూత్రధారులు

గులకరాయి డాడి డ్రామా అని,వైసిపి నేతల్ కు అర్థం కావడంతో, ఒకరు కూడా రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలుపలేదని,కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాస్ కాల్ డేట బయట పెట్టాలని ,ఓటమి భయం తోనే ముఖ్య మంత్రి గులకరాయి డ్రామా అడారని,,కోడి కత్తి, తరహ్ లో గులక రాయి డ్రామా కు కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాస్ సూత్రధారులని ,ముఖ్య మంత్రి పై హత్య యత్నం అని వైసిపి నాయకులు చెపుతున్నా, వైసిపి కార్యకర్తలు ఒకరు నమ్మడం లేదని,,సానుభూతి కోసం చంద్రబాబుపై ఇక్కడ అభ్యర్థిగా పోటీలో ఉన్న నాపై(బొండా ఉమా )నోటికి వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.,సీఎంపై దాడి కేసు విచారణ సీబీఐకి ఇవ్వాలని,సీబీఐ విచారణ జరపాలని, సాయంత్రం గవర్నర్ ను కలుస్తున్నాం అని ఉమా తెలియజేసారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి నవనీతం సాంబశివరావు,లుక్కసాయిరాం గౌడ్,ఘంటా కృష్ణమో హన్,వింజమురి సతీష్,పలగాని శివ,ఇమ్మిడి రాము,కర్ణం రమణ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లో చేరిన 35 వ డివిజన్ మహిళలు

విజయవాడ, మేజర్ న్యూస్ : గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో 35వ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో చేరికలు జరిగాయి. 35 వ డివిజన్ కార్పొరేటర్ పైడమాల్ల సుభాషిణి,, స్టేట్ క్రిస్టియన్




సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇత్తడి విక్టర్ చార్లెస్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరారు. టిడిపిలోకి వచ్చిన వారిలో మహిళలు ఎక్కువ గా వున్నారు. వీరందరికి టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించేందుకు కృషి చేయాలని, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని శివనాథ్ వీరికి సూచించారు.

# అభివృద్ధి కావాలంటే ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించాలి

**-కేశినేని వెంకట్**

**-54వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-ఎన్డీయే అభ్యర్థుల తనయుల ప్రచారం**

**-కేశినేని వెంకట్, యలమంచిలి కార్తీక్ కి అపూర్వ స్వాగతం**

విజయవాడ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా వుండాలన్నా, పేద ప్రజలు స్వయం ఉపాధితో వాళ్ల సొంత కాళ్ల మీద నిలబడాలన్నా ఎన్డీయే అభ్యరుల్ని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని కేశినేని వెంకట్ పిలుపునిచ్చారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజాన చౌదరి తనయుడు యలమంచిలి కార్తీక్ కలిసి పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం 54వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి



ముందు ఈ ఇద్దరు పంజా సెంటర్ మసీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పంజా సెంటర్ నుంచి మొదలైన వీరి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఇంటింటికి వెళ్లటమే కాకుండా రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులతో కూడా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే కేశినేని వెంకట్, యలమంచిలి కార్తీక్ ఓ టిపిన్ బండి దగ్గర పూరీలు కాల్చారు. ఈ సందర్బంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఒక్కఛాన్స్ అంటూ అధికార పీఠం ఎక్కిన జగన్ రాష్ట్రాన్ని సర్వం నాశనం చేసి వదిలాడన్నారు. మెగా డీఎస్సీ అంటూ యువతను మోసం చేశాడు. రాష్ట్రానికి ఏ కంపెనీ రాకుండా అడ్డుకుని యువతకి ఉద్యోగాలు లేకుండా చేశాడు. యువతకి ఉద్యోగాలు రావాలన్నా, అన్ని వర్గాల వారు, అన్ని రంగాల వారికి పనులు దొరకాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకోసం పశ్చిమ నియోజక వర్గంలో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. అలాగే ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి భారీ మెజార్టీ అందించి పార్లమెంట్ కి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ తాజుద్దీన్, మహిళ నాయకురాలు మౌనిక, క్లస్టర్ ఇన్చార్జ్ కరీముల్లా తోపాటు బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల వేళ ప్రతిసారీ

# సీఎం జగన్ డ్రామాలు

-వీటికి చరమగీతం పాడి ఆ పార్టీని సమాధి చేయాలి
-టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
-ఎన్డీయే కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:కూటమిని అడ్డుకోలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారానికి దిగుతున్నారని వారి మాటలు నమ్మొద్దని మొండితోక వసూల్ బ్రదర్స్ మాటలు అసలే నమ్మొద్దని టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి





ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.సోమవారం నందిగామ పట్టణం నాలుగో వార్డులో కూటమి ఉమ్మడి నేతలతో కలసి సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి అందరినీ కలసి ఆప్యాయంగా పలకరిస్తూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించారు. స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, మరోమారు సానుభూతి కోసం జగన్ రాయితో కొట్టించుకున్నారన్నారు.తోడబుట్టిన తల్లి, చెల్లిని రాష్ట్రం వదిలిపోయేలా చేసిన జగన్‌కు సానుభూతి ఎలా వస్తుందని ప్రశ్నించారు.ఎన్‌డీఏ అధికారంలోకి వస్తే, ప్రతి రైతుకు రైతుబంధు పథకాలు, యువతకు యువగళం, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికీ, సురక్షిత మంచినీరు, పూర్ టూ రిచ్ వంటి పథకాలను అందిస్తామన్నారు.నిరంకుశ వైసీపీని గద్దె దించే సమయం వచ్చిందన్నారు.త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటుతో ఫ్యాన్ మూడు రెక్కలను ముక్కలు చేసి, మొండితోక బ్రదర్స్ ను శాశ్వితంగా సాగనంపాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీయే కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకై చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

–కేశినేని జానకి లక్ష్మి

–40వ వార్డులో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

–కేశినేని జానకిలక్ష్మి, సిరివరపు ధనలక్ష్మి కి అపూర్వ స్వాగతం

విజయవాడ , మేజర్ న్యూస్ : ఒక్క ఛాన్స్ అంటూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రజలను ఇబ్బంది పెట్టడం రాష్ట్రాన్ని సర్వనాశనం చేయటమే ఈ ఐదేళ్లు లక్ష్యంగా పెట్టుకున్నాడని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ , పశ్చిమ నియోజకవర్గ బిజెపి శాసనసభ అభ్యర్థి సుజనా చౌదరిల విజయాన్ని కాంక్షిస్తూ 40వ డివిజన్ లో సుజనా చౌదరి సోదరి సిరివరపు ధనలక్ష్మితో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ డివిజన్ లోని ప్రజలు వీరిద్దరికి ఘనస్వాగతం



పలకారు. మహిళలు వీరికి హారతులిచ్చి ఎన్డీయే కూటమికి ఓటు వేసి గెలిపిస్తామని చెప్పారు. 40వ డివిజన్ హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నుంచి ప్రారంభమైన వీరి ఎన్నికల ప్రచారం భవానీ పురం కరకట్ట ప్రాంతం, బాల భాస్కర్ నగర్, అల్లుడిపేట లో సాగింది. ఇంటింటికి వెళ్లి జానకి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. దుర్మార్గపు పాలన అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న జగన్ ని ఇంటికి పంపించేందుకు ఎన్డీయే కూటమి అభ్యర్ధులకి ఓటువేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేశినేని జానకీ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అందించబోయే సంక్షేమ పథకాలు తెలియజేశారు. పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరిని భారీ మెజార్టీతో గెలిపించి విజయవాడ ఎంపి అభ్యర్థి శివనాథ్ కి ఈ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పి.వి.సుబ్బారావు, డివిజన్ పార్టీ సెక్రటరీ జి.గణేష్, బూత్ ఇన్చార్జ్ సురేష్, బూత్ ఏజెంట్స్ కె.శ్రీనువాసరావు, సి.హెచ్. నాగరాజు, ఎమ్.నారాయణ, వెంకటేశ్వర్లు, దుర్గరావు, శివాజీ, ఎమ్.ఆదినారాయణ, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నుండి భారీ చేరికలు...

## జగనన్న పాలన దేశానికే ఆదర్శం: సామినేని

జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, మేజర్ మేజర్ న్యూస్: మండలంలోని గండ్రాయి గ్రామంలో సీనియర్ నాయకులు కనపర్తి శేషగిరిరావు ఆధ్వర్యంలో 200మంది టీడీపీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.గ్రామానికి చెందిన 200మంది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వీడి రాష్ట్ర ప్రభుత్వవిప్



శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఉదయభాను పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పచ్చ రామారావు, కమ్మ కోటేశ్వరరావు, మైనేని పిచ్చయ్య, మైనేని ప్రసాద్, మైనేని సతీష్, పెద్దినేని అనిల్ కుమార్, బండారుపల్లి శ్రీనివాసరావు, బండారుపల్లి వీరబాబు, కట్ట రామకృష్ణ, గోగినేని నరేంద్ర, నల్లబోతుల సత్యనారాయణ, నంజాల శ్రీకాంత్, కొఠారి రంగా, మైనేని రాంబాబు, ముండ్లపాటి చిన్నారి (పవన్) కొమరగిరి వెంకటేశ్వర్లు, మార్కపుడి వెంకయ్య, మార్కపుడి మోహన్ రావు, బాణావతు రాము, లావూరి బాబు, పిల్లి శ్రీను, పిల్లి లక్ష్మి కోటేశ్వరరావు, జిడుగు హనుమంతరావు, షేక్ బాషా, షేక్ రసూల్, పెద్ద మస్తాన్, షబ్బీర్, ఖాదర్, అన్వర్, చెరుకూరి హేమంత్, గుగులోతు బాలు, భూక్య సతీష్ మూడవతు రమేష్ తో పాటు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని, ఎటువంటి అపోహలు వద్దని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శమని, జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. గండ్రాయి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే షేర్ మొహమ్మద్ పేట నుండి గండ్రాయి వరకు రోడ్డు వేయడం జరిగిందన్నారు. గండ్రాయి గ్రామ ప్రజలు తనను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లుర్దు మేరి, పట్టణ యూత్ ప్రెసిడెంట్, గ్రామ ఇన్చార్జి ఆవాల భవాని ప్రసాద్, గ్రామ పార్టీ కనపర్తి ప్రసాద్, గ్రామ నాయకులు నరసాని రాంబాబు, యలమండ రావు, రచ కొండ రాజు, బండి రాజు, కొరివి శ్రీను, కర్నే గమయ్య గుమ్మ వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# చంద్రబాబుపై ఓట్ల రూపంలో దాడి జరగబోతుంది: ఆర్ కృష్ణయ్య

జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్:రాజ్యసభ సభ్యులు బీసీ నాయకుడు ఆర్ కృష్ణయ్య, ప్రభుత్వ వి ప్ సామినేని ఉదయభానుతో కలిపి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చంద్రబాబు పై ఓట్ల రూపంలో దాడి జరుగబోతుందని ,ప్రజా ఆదరణను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్లదాడి అమానుషం అని అన్నారు. దేశంలో 70 ఏళ్ల ప్రభుత్వ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచితమైన న్యాయం జరగలేదని కానీ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచితమైన న్యాయం జరగటమే కాకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు.

అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకు జగన్ మళ్లీ రావాలి అన్నారు.

అమెరికాలో తెలుగు విద్యార్థులు నేడు ఉన్నత చదువులు చదువుతున్నరంటే అందుకు కారణం జగన్మోహన్ రెడ్డేనని అన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి సంక్షేమం కొనసాగాలి అంటే జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా బీసీలకు వెన్నుదన్నుగా నిలిచారని, మిగతా పార్టీలు బీసీలు అంటే ఓటు బ్యాంకు గానే చూశారని, ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే నా బిసి నా ఎస్సీ నా ఎస్టి అంటూ చట్టసభల్లో సైతం వారికి సముచిత స్థానం ఇచ్చారన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదలకు ధనికులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని సుదీర్ఘకాలం పనిచేసిన చంద్రబాబు బీసీలకు వరగబెట్టిందేమీ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. చంద్రబాబు జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా లేక జనసేన ను కలుపుకున్నారని, ఇంకా బలం సరిపోక ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దల కాళ్లు గడ్డం పట్టుకుని బిజెపితో జతకట్టాడని వాళ్లు ఎంత కూటమిగా కలిసి పనిచేసిన ప్రజలలో స్పందనలేదని, రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని ఉదయభాను అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పోతుల సునీత, చంద్రగిరి ఏసురత్నం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



(మొదటిపేజీ తరువాయి)

# తన సంకల్పం చెక్కు చెదరదు..

దగ్గర నుండి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరి అవసరాన్ని తీరుస్తున్న ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమన్నారు. గ్రామ గ్రామాన వార్డు వార్డున సచివాలయాలు ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందాల్సిన సౌకర్యాలను, దళారులు లేకుండా ప్రజల ముందుకు



పాలన తెచ్చి గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని కొడాలి నాని కొనియాడారు.

రాష్ట్రంలోని అనేకమంది నిరుపేదలను కాపాడిన వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అయితే ఆయన చూపున దారికన్నా నాలుగు అడుగులు ముందుకు వేసిన సీఎం జగన్ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. సీఎం జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు మాయ కూటమి కట్టాడని విమర్శించారు. సిద్ధం



సభల ద్వారా జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాధరణ చూసి తట్టుకోలేక రాజకీయంగా ఎదుర్కోలేక చవట దద్దమ్మ లాగా వెనుక నుంచి జగన్మోహన్ రెడ్డిని భౌతికంగా తొలగించాలని ఉద్దేశంతో అర్ధరాత్రి విజయవాడలో దాడి జరిగిందని కొడాలి నాని ఆరోపించారు. సీఎం జగన్ కు దేవుడు దీవెనలు ప్రజల ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఆయన బయటపడ్డారని కొడాలి నాని పేర్కొన్నారు. చంద్రబాబు కాదు కదా ఆయన తండ్రి ఖర్జూరనాయుడు వచ్చిన జగన్ ను ఏమీ చేయలేరని కొడాలి నాని పేర్కొన్నారు. మంచి చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలన్న లక్ష్యంతో ఎన్ని కష్టాలు వచ్చినా బాధలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ప్రజల కోసం సీఎం జగన్ అహర్నిశలు కష్టపడుతున్నారని నాని కొనియాడారు. స్వార్ధపరుడైన చంద్రబాబును పాతాళానికి తొక్కి సీఎం జగన్ కు పట్టం కట్టాలని ప్రజానీకానికి ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, గుడివాడ నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు, సీఎం జగన్ అభిమానులు, వేలాదిగా ప్రజానీకం పాల్గొన్నారు.

# కంచికచర్లలో భారీ నగల చోరీ

**-నగల దుకాణంలో 40 లక్షల విలువైన వస్తువుల అపహరణ**
**-పోలీస్ స్టేషన్ దగ్గర లో సర్కిల్ కార్యాలయ దారిలో జరిగిన దొంగతనం**

కంచికచర్ల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్: కంచికచర్ల శ్రీ వాసవి జూయలర్స్ బంగారు షాపులో ఆదివారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. సుమారు 40 లక్షల రూపాయలు విలువైన బంగారం ,వెండి ,నగదు అపహరణకు గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. సేకరించిన సమాచారం ప్రకారం కంచికచర్లకు చెందిన జూలూరు సాయి కుమార్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బంగారు నగల షాపు నడుపుతున్నాడు. సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో





పక్కనే ఉన్న టీ స్టాల్ వ్యాపారి ద్వారా చోరీ జరిగిందన్న విషయం తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసు వారు ఉటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఎస్ఐ సుబ్రహ్మణ్యం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చోరీ వివరాలను తెలుసుకునేందుకు వేలి ముద్ర నిపుణులు, డాగ్ స్క్వాడ్ నీ రంగంలోకి దింపారు. నందిగామ ఏసీపీ రవి కిరణ్ ,రూరల్ సిఐ చంద్రశేఖర రావు పర్యవేక్షణలో వేలిముద్ర నిపుణులు నమూనాలు సేకరించారు.డాగ్ స్క్వాడ్ ద్వారా చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి మరి కొంత సమాచారాన్ని రాబడుతున్నారు. దుండగులు ముందుగా షట్టర్ తాళాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి గ్లాస్ బీరువాలో అద్దాలను పగలగొట్టి బంగారు వెండి వస్తువులను, నగదు అపహరించినట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో సర్కిల్ కార్యా లయం దగ్గర బంగారు షాప్ లో దొంగతనం జరిగిందన్న విషయం స్థానిక ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది.ఈ దొంగతనం పోలీస్ వారికి సవాల్ గా మారిందని చెప్పాలి.

# టిడిపి అభివృద్ధిలో కార్పొరేటర్స్ కృషి మరువలేనిది

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-టిడిపి కార్పొరేటర్స్ తో ఆత్మీయ సమ్మేళనం**
**-కార్పొరేటర్స్ ను సన్మానించిన శివనాథ్**
**-పాత, కొత్త కార్పొరేటర్స్ కళకళాడిన ఎన్టీఆర్ భవన్**

విజయవాడ్, మేజర్ న్యూస్ : ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా ఆ పార్టీ సంస్థాగతంగా బలంగా వుండాలి. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడేది ఆ డివిజన్ నాయకులు, కార్పొరేటర్స్ అని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సోమవారం నగరంలోని టిడిపి తాజా,మాజీ కార్పొరేటర్స్ తో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరంలోని సీనియర్ మాజీ కార్పొరేటర్స్ తో పాటు ప్రస్తుతం కార్పొరేటర్స్ గా గెలిచిన టిడిపి కార్పొరేటర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిధిగా కేశినేని శివనాథ్ , తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శివనాథ్ కార్పొరేటర్స్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో చంద్రబాబు శపథం చేశారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిగా పంపించాల్సిన బాధ్యత మనందరిపైన వుందని, విజయవాడ మూడు నియోజకవర్గాల్లో ఎన్డీయే అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అలాగే భారీ మెజార్టీ అందుకునేందుకు సీనియర్ నాయకుల నుంచి శివనాథ్ సూచనలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జాస్తి సాంబశివరావు , మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ , చెన్నుపాటి గాంధీ , తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ , కొట్టేటి హనుమంతురావు , ముండవరపు హరిబాబు , నల్లబండ బాలస్వామిగారు, ముప్పా వెంకటేశ్వర్లు, గుర్రం కనకదుర్గా, నాగోతు నాగమణి, సుకాసి చరిత, పైడమల్ల సుభాషిణి, దేవినేని అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపాను వీడి టీడీపీలో చేరికలు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: మండలంలోని ముక్త్యాల గ్రామానికి చెందిన అధికార వైఎస్ఆర్ సీపీ నాయకులు దాది వెంకట నరసయ్య, బండారు శ్రీనివాసరావు, నక్క వెంకటేశ్వర్లు, దుబ్బ పుల్లారావు, అంచ దయాకర్, నీలం వెంకటేశ్వర్లు, నీలం నాగరాజు, నీలం రామకృష్ణ, మారిశెట్టి నరసింహారావు, నక్క నవీన్ కుమార్ (కిట్టు) లు సుమారు 30 మంది టిడిపి



జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. వారికి తాతయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద వ్యతిరేకతతో, గ్రామాలు అభివృద్ధి చెందాలన్న, నిరుద్యోగం పోవాలన్నా చంద్రబాబు తోనే సాధ్యమని గ్రామాలకు గ్రామాలు వైసీపీ పాలన మీద తిరగబడుతున్నాయి, రాష్ట్రవ్యాప్తంగా అధికార వైయస్సార్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉందన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని, ఈ 30 రోజులు సమిష్టిగా పని చేసి, ఈ సైకో పాలనకు అంతం పలికి, జగ్గయ్యపేట గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించిన శ్రీరాం తాతయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

# నటించే వాళ్లను నమ్మొద్దు..

**-జగన్ నెంబర్ వన్ యాక్టర్ : టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-3వ డివిజన్ ప్రజలతో ఆత్మీయ సమావేశం**
**-సమావేశానికి హాజరైన మహిళలు**

విజయవాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పేద ప్రజలు బ్రతకాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలి. చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిచ్చే విధంగా ఎన్నో పథకాలు అమలు చేయబోతున్నారని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ చెప్పారు. తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్ కామినేని నగర్ వంద అడుగుల రోడ్డులో కామినేని నగర్ వాసులతో సోమవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ తూర్పు నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే



అభ్యర్థి గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ ఎలక్షన్స్ దగ్గరకి రావటంతో జగన్ నాటకాలు మొదలు పెట్టాడని ప్రజలందరూ జగన్ నాటకాలు చూసి మోసపోవద్దని హెచ్చరించారు. గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా ఆడితే...ఇప్పుడు కొత్తగా గులకరాయి స్టోరీ డ్రామా స్టార్ట్ చేశాడని ఎద్దేవా చేశారు. నటించే వాళ్లను నమ్మటానికి ప్రజలు సిద్దం లేరని..ఈ విషయం జగన్ అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రానికి ఒక కంపెనీ తీసుకురాకపోగా యువతను గంజాయి, మత్తుమందుకి బానిసలు చేశాడని మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షలు ఉద్యోగాలు ఇప్పిస్తారని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, తల్లి వందనం పథకం క్రింద ప్రతి కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ ఒక్కొక్కరి చొప్పున ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తారని తెలియజేశారు. అలాగే మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని, ఒకే కుటుంబంలో ఇద్దరు మహిళలు వుంటే ఆరు గ్యాస్ సిలిండర్లు ఇస్తారని చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే నాలుగువేల రూపాయలు పెన్షన్ అందిస్తారన్నారు. రాష్ట్రంతో పాటు విజయవాడ తూర్పు నియోజకవర్గం వినాశనం, విధ్వంసాలకు అడ్డాగా మారకూడదంటే సైకిల్ గుర్తు పై ఓటు వేసి గద్దె రామ్మోహన్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే ఎంపి అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఈ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ అందించాలని శివనాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ గద్దె అనురాధ, యువనాయకుడు గద్దె క్రాంతి , టిడిపి కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ , తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ తో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమలో సుజనా గెలుపు - పశ్చిమ అభివృద్ధికి మలుపు :టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని

విజయవాడ, మేజర్ న్యూస్ : గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి నిరోధక రాష్ట్రంగా తీర్చిదిద్దిన జగన్ మోహన్ రెడ్డి ఎలక్షన్స్ రావటంతో మళ్లీ డ్రామాలు మొదలుపెట్టాడు. గత ఎన్నికల సమయంలో కోడికత్తి డ్రామా ఆడి ఒక్క చాన్స్ అంటూ అధికారంలో వచ్చాడు. ఇప్పుడు అదే విధంగా డ్రామాలాడి అధికారంలోకి రావటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు.అయితే

**-44వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**
**-ప్రచారంలో పాల్గొన్న శివనాథ్ , సుజనా చౌదరి**
**-ఘనస్వాగతం పలికిన ఎన్డీయే నేతలు**
**-అడుగడుగునా నేతలకు జననీరాజనాలు**
**-అసెంబ్లీ ఓటు కమలంకి - ఎంపి ఓటు సైకిల్ గుర్తుకి వేయాలని ప్రచారం**
**-గులకరాయి డ్రామా అట్టర్ ఫ్లాప్**
**-జగన్ నాటకాల రాయుడు**

ఈ సారి జగన్ డ్రామాలు ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరని,జగన్ గులకరాయి డ్రామా అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 44వ డివిజన్ విద్యాధరపురంలో సోమవారం కేశినేని శివనాథ్, టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం నాలుగు స్తంభాల సెంటర్ నుంచి చెరువు సెంటర్ వరకు సాగింది. ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు శివనాథ్ కి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారం నిర్వహించిన వీధులన్నీ మూడు జెండాలతో నిండిపోయాయి. ఇక మహిళలైతే ప్రచారానికి వచ్చిన శివనాథ్ , సుజనా చౌదరిలకు మంగళహారతులిచ్చి విజయతిలకం దిద్దారు. శివనాథ్,



సుజనా చౌదరి ఇంటింటికి, రోడ్లపై వున్న ప్రతి షాప్ కి వెళ్లి సుజనాని అసెంబ్లీకి పంపించటానికి కమలం గుర్తు పై, శివనాథ్ ని పార్లమెంట్ కి పంపించటానికి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పశ్చిమ నియోజకవర్గాన్నే కాదు,రాష్ట్రాన్ని కూడా నిర్లక్ష్యం చేసిందన్నారు. కొండప్రాంతం ఎక్కువగా వుండే ఈ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్ని సమస్యలు వున్నాయో అంతకుమించి అభివృద్ధి చేయటానికి అవకాశాలు వున్నాయని తెలిపారు. కేంద్రంలో మోదీతో, రాష్ట్రంలో చంద్రబాబుతో మంచి సన్నిహిత సంబంధాలు వున్న సుజనా చౌదరి ఈ నియోజకవర్గం కోసం అత్యధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి గా అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని,అప్పుడు ఈ ప్రాంత యువత, వ్యాపారస్తులకు మంచి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. పశ్చిమలో సుజనా గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు అవుతుందని ప్రకటించారు. ప్రజలందరూ సుజనా చౌదరినీ కమలం గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి మంచి అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడికృష్ణజిల్లాల టిడిపి పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్. బేగ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న , బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి శ్రీను , సెక్రటరీ సత్యానారాయణ, క్లస్టర్ ఇన్చార్జ్ బుడుగుగణేష్, బిజెపి డివిజన్ పార్టీ అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకటశివప్రసాద్, జనసేన పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ మల్లెపు విజయలక్ష్మీ, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు(చంటి) , బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ..

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం పొట్లపాలెం గ్రామం,పోతేపల్లి జ్యూలరీ పార్కులో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో పాల్గొన్న తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా సూపర్ 6 పథకాలను వ్యాపారస్తులకు



కార్మికులకు వివరించారు. కొల్లు రవీంద్ర సూపర్ 6 పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వంలో పోతేపల్లి జ్యూలరీ పార్కులో చేసిన అభివృద్ధి కోసం వివరిస్తూ మహిళలు కేవలం రోజుకి 200 రూపాయలే సంపాదించుకునే సామర్థ్యం నుంచి 1000 రూపాయలు సంపాదించుకునే సామర్థ్యానికి పెంచాలని ఉద్దేశంతో మహిళలు స్వయం ఉపాధిలో ముందుండాలని సొంత కాళ్లపై బతకాలని ఆలోచనతో 2014లో మంత్రిగా అయిన తర్వాత అప్పటి కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి ని ఒప్పించి వారి నుంచి 5 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించుకుని 2.5 కోట్ల రూపాయలు మహిళలు స్వశక్తి తో ఎదగాలని గోల్డ్ కవరింగ్ లో నైపుణ్యం కోసం వినియోగించడం జరిగింది అని వివరించారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : సోమవారం స్థానిక సర్కిల్పేట బాబుల్ బడ్డీ సెంటర్ దగ్గర శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎం.శివ రవితేజ చేతుల మీద ప్రారంభించారు. అనంతరం ప్రజలకు రస్నా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వేసవికాలం ప్రజల ద్రాహం తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ నాగలింగం అయోధ్య రామచంద్రరావు, పెద సింగ్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి హేమంత్ భవాని, శంకర్ వి బాలు, వీరమల్లు అభినందన నాగసాయి నాయుడు, దుర్గారావు, కంపల సునీలు, సాయి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ సబ్ నిధులు మింగేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి : కేశినేని శ్రీదేవి

## 35వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రజలు తమకి స్వయం ఉపాధి కల్పించి తమ కాళ్ల మీద నిలబెట్టే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని చాలా బలంగా కోరుకుంటున్నారని టిడిపి విజయవాడ ఎంపి



అభ్యర్థి కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్ లో కేశినేని శ్రీదేవి ఇంటింటికి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బెజ్జన పేట ప్రాంతంలోని పప్పుల మిల్లు సెంటర్ నుండి నాడా వారి వీధి, పీటర్ స్ట్రీట్, డెవిడ్ స్ట్రీట్, ఆర్.సి.ఎం చర్చ్ స్ట్రీట్, మిల్క్ స్ట్రీట్ వరకు ఈ ఎన్నికల ప్రచారం సాగింది. ఈ ప్రచారంలో కేశినేని శ్రీదేవికి అపూర్వ స్వాగతం లభించింది. దళితులు ఎక్కువ నివసించే ఈ డివిజన్ లో ఇంటింటికి వెళ్లి జగన్ దళితులకి చేసిన అన్యాయం గురించి వివరించారు. చంద్రబాబు దళితులకి అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి జగన్ ఏ విధంగా దళితులకు ద్రోహం చేశాడో సబ్ ప్లాన్ నిధులను మింగేసి ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ను ఎలా నిర్వీర్యం చేశాడో తెలియజేశారు.అలాగే టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణి చేస్తూ అధికారంలోకి రాగానే చంద్రబాబు అందించబోయే సంక్షేమ పథకాలు తెలియపర్చారు. ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎలాంటి అభివృద్ధి పనులు చేపడతారో వివరించారు. ఈ సారి దళితులు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరిని,



విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి , డివిజన్ ప్రెసిడెంట్ బూదాలి నందకుమారి, సెక్రటరీ ఇత్తడి నాగలక్ష్మీ, ఇత్తడి చార్లెస్ , క్లస్టర్ ఇన్చార్జ్ హనుమంతురావు , బూత్ కన్వీనర్లు కొదమల రాజు , మణిబాబు, రవికిషోర్, ఆసిఫ్, భాస్కరరావు , కర్రి సునీత, బిజెపి మహిళ నాయకురాలు నాగలక్ష్మీ, బిజెపి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా

# తాగునీటి పథకాల చెరువులన్నీ నూరు శాతం నింపాలి - జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల చెరువులన్నీ నూరు శాతం నింపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రకాశం బ్యారేజీ నుండి కాలువల ద్వారా నీటిని వదులుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్ని చెరువులు నిండాయి, ఇంకా ఎన్ని నింపాలి వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈనెల 6వ తేదీ నుండి కాలువలకు నీటి విడుదల చేయడం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 150 చెరువుల వరకు 70 -80 శాతం వరకు నింపినట్లు అధికారులు నివేదించారు. మరో నాలుగు రోజులు కాలువల ద్వారా నీటి సరఫరా ఉంటుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు నివేదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి పథకాల చెరువులు అన్ని పూర్తిస్థాయిలో నింపాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు చెరువులన్నీ నింపడం ద్వారా రాబోయే రెండు మాసాల వరకు తాగునీటి సమస్య ఉండదని, అయితే జూన్ లో వర్షాలు కొంత ఆలస్యం అయినప్పటికీ సమస్య రాకుండ తాగునీటి చెరువులన్నీ కచ్చితంగా నూరు శాతం నింపాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న మండలాల్లో చెరువులన్నీ నూరు శాతం నింపుటకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఇ టి జే హెచ్ ప్రసాద్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, ఇరిగేషన్ డి ఈ మురళి, డి ఎల్ పి ఓ లు పాల్గొన్నారు.



# కెయూ లో ప్రాంగణ ఎంపికల కోలాహలం

**–ఉపకులపతి చొరవతో పెద్ద కంపెనీ లు రాక**

**–టాటా విస్ట్రన్ లో 50 మంది**

**–అశోక్ లేలాండ్ కు 25 మంది కి పైగా ఎంపిక**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రాంగణ ఎంపికల్లో కృష్ణా విశ్వవిద్యాలయం రికార్డు సృష్టిస్తుంది. గడచిన రెండు వారాల్లో నాలుగు ప్రతిష్ఠాత్మక సంస్థలు విశ్వవిద్యాలయం లో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి సుమారు రెండు



వందల మంది కి పైగా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం గమనార్హం. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రత్యేక చొరవతో ప్రాంగణ ఎంపికలు పరంపర కొనసాగుతోంది. సోమవారం ప్రతిష్ఠాత్మక సంస్థలు అశోక్ లేలాండ్, టాటా విస్ట్రన్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించి సుమారు వంద మంది నీ ఎంపిక చేశాయి. దీంతో విద్యార్థుల్లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో ప్రాంగణ ఎంపికలు జరిగిన దాఖలాలు లేవని చెప్పొచ్చు. ఇటీవల ఆసియా ఖండంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ గా పేరు గడించిన చైతన్య విద్యాసంస్థలు, తదుపరి భాష్యం విద్యాసంస్థలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించి వందమందికి పైగా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం తెలిసిందే. ఇప్పుడు అశోక్ లేలాండ్, టాటా విస్ట్రన్ కంపెనీలు మరో వంద మంది విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి హర్షం వ్యక్తం చేశారు. అంజనాస్ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగింది. అశోక్ లేలాండ్ హెచ్ ఆర్ విభాగం డిప్యూటీ మేనేజర్ ఎస్ శంకర్, హెచ్ ఆర్ ట్రైనీ ఎస్ సుస్మిత లు, టాటా విస్ట్రన్ ప్రతినిధులు బి నవీన్, జి భవాని లు ప్రాంగణ ఎంపికలు ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డా కిషోర్, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డా అలీ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారీ, ఆధిపత్య భావజాలం ఉన్న వారంతా తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారు

**–సామాన్యులు, అభివృద్ధి కాంక్షించే వారంతా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారు**

**–ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**

నందిగామ, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీని వీడి సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన నేతలతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఆనాడు దేవినేని వెంకటరమణ,



తంగిరాల ప్రభాకర్ రావు తో కలిసి. ప్రయాణం చేసిన వారు నేడు తంగిరాల సౌమ్యతో ఎందుకు ప్రయాణం చేయట్లేదు. ఆమె కేవలం అహంకార భావంతో ప్రవర్తిస్తుంది అని చిరుమామిళ్ల బుజ్జి అన్నారు.ఆనాడు మాలాంటి సీనియర్ నాయకులను దూరం చేసుకొని తంగిరాల సౌమ్య, తెలుగుదేశం పార్టీ ఘోర ఓటమిని మూటగట్టుకుంది. మళ్లీ తంగిరాల సౌమ్యకు ఓటమి తప్పదు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గెలుపుకు మా వంతు కృషి చేస్తాం అని కన్నెగంటి జీవరత్నం అన్నారు.తెలుగుదేశం పార్టీలో వ్యక్తిత్వం ఉన్నవారిని... సీనియర్ నేతలను కించపరిచేలా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రవర్తన ఉంది.అలంకారానికి నా భార్యకు వైస్ చైర్మన్ పదవి ఇచ్చి ఆనాడు కనీస గౌరవ, మర్యాదలు ఇవ్వలేదు అని వడ్డెల్లి శ్రీనివాసరావు అన్నారు.పాలకులు, ప్రతిపక్షాలు ఎవరైనా ఊరికి మంచి జరగాలని కోరుకుంటారు.కానీ ఇక్కడ ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నందిగామ కు మంచి జరుగుతుంటే, అభివృద్ధి జరుగుతుంటే కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం దుర్మార్గం ఆ విధానాలు నచ్చకే పార్టీ మారాం అని గోపు శ్రవణ్ అన్నారు.పేదల కోసం ఆనాడు రాజశేఖరరెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే నేడు ఆయన కుమారుడు వైఎస్ జగన్ పది అడుగులు ముందుకు వేసి సంక్షేమ పథకాలతో. పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపుతున్నారు అని బోడపాటి బాబురావు అన్నారు.అవ్వా తాతలకు ఇంటి వద్ద వాలంటీర్ల ద్వారా అందుతున్న పెన్షన్లను కూడా చంద్రబాబు నాయుడు అండ్ కో టీం అడ్డుకోవడం మొన్న మండుటెండల్లో పింఛన్ల కోసం వచ్చికొంతమంది మృతి చెందాటానికి కారణం చంద్రబాబే అని కొమ్ము విజయరాజు అన్నారు.తంగిరాల సౌమ్య తన వెంట ఉన్న దురహంకారులు పదిమంది తప్పుడు మాటలు విని నందిగామ అభివృద్ధిని అడ్డుకుంటుంది ఆమె సలహాదారులు వినాశకారులు : షేక్ కరిముల్లా అని అన్నారు.బిజెపి, టిడిపి ఒకటేనని... ముస్లిం మైనారిటీ లంతా భావిస్తున్నారు. పొత్తుల కూటమికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనారిటీలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు షేక్ హసీనా బేగం అని అన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు చేసిన అభివృద్ధికి ఆకర్షితులం అయ్యాం.. వారితో కలిసి పని చేయడానికి నిశ్చయించుకున్నాం. నందిగామ అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష అని యర్రగొర్ల రామారావు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లేకలేక పుట్టి.. గర్భకోశం మిగిల్చిన కుమార్తెలు..

**–పరీక్షల్లో తప్పామనే చిన్న కారణంతో పురుగుమందు తాగి ఆత్మహత్య**

**–కన్నీటి పర్యంతం అవుతున్న తల్లిదండ్రులు, బంధుమిత్రులు**

గుడివాడ, మేజర్ న్యూస్: పరీక్షలో తప్పడంతో ఆత్మ న్యూన్యతా భావానికి గురైన అక్కా చెల్లెళ్లు పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నించడం ఆ ఇంట తీవ్ర విషాదాన్ని నింపడంతో పాటు, ఆ గ్రామాన్నే కంట తడి పెట్టించింది. 5ఏళ్ళ తర్వాత లేకలేక పుట్టిన బిడ్డలు పురుగుమందు తాగి తమకళ్ల ముందే విగతాజీవులుగా, ఆపస్మారక స్థితిలో పడిఉండటం చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించడం చూసిన ప్రతీఒక్కరి కళ్ళల్లో నీళ్లు పుట్టించాయి. బహుశా దేవుడు కూడా వీరి విషాదాన్ని చూసి తట్టుకోలేక కరుణ చూపాడేమో.. ఒక్కర్ని తీసుకెళ్లి మరొకర్ని తల్లిదండ్రుల చెంతనే విడిచిపెట్టాడు. ఈ విషాదకర సంఘటన గుడివాడరూరల్ మండలంలోని పార్నాసలో చోటుచేసుకుంది. లెకలేక పుట్టిన ఇద్దరు ఆడపిల్లల్లో పెద్ద కుమార్తె ఇంజనీరింగ్ చదువుతుండగా, చిన్న కుమార్తె ఇంటర్ పరీక్షలు రాసింది. ఇటీవల వచ్చిన పరీక్షల ఫలితాల్లో ఇద్దరూ ఫెయిల్ అవడం ఆ పసి హృదయాలు తట్టికోలేకపోయాయి. ఇద్దరూ సోమవారం పురుగు మందు తాగారు. చెల్లి చికిత్స పొందుతూ మృతి చెందగా అక్క బయట పడింది. ప్రాణాపాయం తప్పినా విషమంగానే ఉండటంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. ఎస్సై లక్ష్మీనరసింహామూర్తి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

# జగన్ ని ఇంటికి పంపి జె ట్యాక్స్ ను రద్దు చేసుకుందాం

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్**

**-వెస్ట్ నియోజకవర్గంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం**

**-హాజరైన శివనాథ్ , సుజనా చౌదరి**

**-అవకాశాల కోసం పార్టీలు మారే వ్యక్తి వెల్లంపల్లి**

**-జగన్ పాలనలో జీఎస్టీతో పాటు జె ట్యాక్స్**

**-ఆర్యవైశ్యులు గాంధీ, పొట్టిశ్రీరాముల వారసులు**

**-ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ఆర్యవైశ్య సంఘం**

విజయవాడ, మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య సమాజం ఎవరికి మద్దతు పలికితే వారు అధికారంలోకి వస్తారు. జగన్ మాయ మాటలకి,ఒక్క ఛాన్స్ మాయకి అందరూ మోసపోయారు. జగన్ అండగా వుంటాడని గెలిపిస్తే,మీకు జె ట్యాక్స్ విధించి వ్యాపారం చేసుకునే మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేశాడు. రాష్ట్రానికి ఏ కంపెనీ రాకుండా, అభివృద్ధి జరగకుండా మీకు వ్యాపారాలు జరగకుండా చేశాడు. అందుకే రాబోయే ఎన్నికల్లో మీరందరూ ఐక్యంగా నిలబడి జె ట్యాక్స్ ను రద్దు చేసుకునేందుకు ఎన్డీయే అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులకి పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలోని శ్రీదేసు సుబ్బారావు వాసవీకళ్యాణ మండపంలో సోమవారం పశ్చిమ నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రమ శిక్షణ, దాన గుణం ఆర్యవైశ్యులలో ఎక్కువ వుంటుందన్నారు. ప్రజా సేవలో సంఘ సేవలో ఎప్పటి నుంచో వున్నారని తెలిపారు. మహాత్మ గాంధీ, పొట్టి



శ్రీరాములు, కోణిజేటి రోశయ్య వారసులైన మిమ్మల్ని జగన్ నమ్మించి నట్టేట ముంచాడు. అభివృద్ధి చేస్తాడని మద్దతిస్తే జి.ఎస్.టి. కి తోడుగా జె. ట్యాక్స్ విధించి వ్యాపారస్తుల్ని వేధించాడని పేర్కొన్నారు. టిడిపి హయంలో ఏ వ్యాపారస్తుడు బాధపడలేదు. వ్యాపారస్తులు ఆనందంగానే వుంటేనే రాష్ట్రం సంతోషంగా వుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్యవైశ్యులు కట్టే ట్యాక్స్ తోనే నడుస్తున్నాయన్నారు. ఈ సారి మీరందరూ ఐక్యంగా వుండి రాష్ట్రాభివృద్ధితో పాటు వ్యాపారరంగానికి చేదోడుగా నిలబడే చంద్రబాబుని ముఖ్యమంత్రి గా గెలిపించుకు నేందుకు కృషి చేయాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడు గత 20 ఏళ్లుగా ఆర్య వైశ్య సంఘం సమస్యలు పరిష్కరించలేదు. తన ప్రయోజనాల కోసం తన స్వార్థం కోసం పార్టీలు మారుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గాన్ని వాడుకున్నాడని విమర్శించారు. ఆ వ్యక్తి ఇక్కడ గెలవడని,పక్క నియోజకవర్గానికి పంపించారు. ఇక్కడకి కొత్త అభ్యర్థిని తీసుకువచ్చారు.సుజనా చౌదరి దెబ్బకి ఆ వ్యక్తి ఓడిపోతాడన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం యువత భవిత కోసం ఎన్డీయేకి అన్ని సామాజిక వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని రాష్ట్రంలో జగన్ పాలన పై అందరూ విసిగిపోయారని శివనాథ్ అన్నారు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సుజనా చౌదరి వెనకబడిన పశ్చిమ నియోజకవర్గాన్ని ఎంచుకోవటం ఈ ప్రాంతం అదృష్టం.175 నియోజకవర్గాల్లో వెస్ట్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతారు. అలాంటి వ్యక్తి అడుగుజాడల్లో తప్పకుండా తాను కూడా నడుస్తానని తెలిపారు. మోదీ, చంద్రబాబు సన్నిహిత సంబంధాలు వున్న సుజనా చౌదరి భారీ నిధులతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలు కమలం గుర్తు పై ఓటువేసి సుజనా చౌదరిని అసెంబ్లీకి పంపించాలని, అలాగే పార్లమెంట్ అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యంత మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ జిల్లాల టిడిపి అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్. బేగ్ , ఎపి మార్చంట్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు, సుబ్బారాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , మాజీ దుర్గగుడి ఆలయ చైర్మన్ పైలా సొమి నాయుడు, తమ్మలపాటి శ్రీనివాస్ , గుంట్ల రాము, కోణిజేటి రమేష్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.